సీఎంఆర్‌ఎఫ్‌తో నిరుపేదలకు భరోసా

లబ్ధిదారుడికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

న్యాల్‌కల్, ఆగస్టు 30 : అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు దవాఖానల్లో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తుందని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని హద్నూర్ గ్రామానికి చెందిన జ్యోతి, కమలమ్మ, మార్షల్, సుశీలమ్మలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ. 1.50 లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో హద్నూర్ పీఏసీఎస్ చైర్మన్ ప్రవీణ్‌కుమార్, గ్రామ నాయకులు సంగారెడ్డి, స్వామిదాస్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతో రోగాలు దూరం

నీటి నిల్వపై అవగాహన కల్పిస్తున్న డీఈవో వెంకటేశ్వర్లు

సదాశివపేట, ఆగస్టు 30 : పరిసరాలు శుభ్రంగా ఉంటే సీజనల్ వ్యాధులు దరి చేరవని డీఈవో వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం డ్రై డేలో భాగంగా మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామాన్ని ప్రత్యేకాధికారి, డీఈవో సందర్శించారు. ఇంటి చుట్టూ ఉన్న పిచ్చిమొక్కలను తొలిగించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నిల్వ ఉన్న నీటిని వాడరాదని గ్రామస్తులకు సూచించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పాపయ్య, హెచ్‌ఎం కిష్టయ్య, గోపినాయక్, సీఆర్పీ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అందని కరెంటు, గ్యాస్ సబ్సిడీ

ఎంపీడీవో కార్యాలయంలో కరెంటు, గ్యాస్ సబ్సిడీ కోసం వచ్చిన నిరుపేదలు

కోహీర్, ఆగస్టు 30 : మండల పరిధిలోని పలు గ్రామాల నిరుపేదలకు కరెంటు, గ్యాస్ సబ్సిడీ అందడం లేదు. శుక్రవారం కోహీర్‌లోని మండల పరిషత్ కార్యాలయానికి పలు గ్రామాలకు చెందిన నిరుపేదలు వచ్చి తమ సమస్యను అధికారులకు వివరించారు. ప్రజా పాలన దరఖాస్తు చేసుకొని 8 నెలలు గడిచినా.. ఇంత వరకు జీరో బిల్లు రాలేదన్నారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ వస్తుందని ఆశతో ఎదురు చూస్తున్నామని, ఇంత వరకు సబ్సిడీ రావడం లేదని వివరించారు. సంబంధిత ఆపరేటర్లు ప్రజాపాలన దరఖాస్తుదారుల కరెంటు బిల్లులు, గ్యాస్ నంబర్, ఆధార్, ఫోన్ నంబర్ల వివరాలను కంప్యూటర్‌లో నమోదు చేశారు. కరెంటు, గ్యాస్ సబ్సిడీ త్వరలో లభిస్తుందని తెలుపడంతో వారు అక్కడి నుంచి వెనుదిరిగారు.

స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలి

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి సుధాకర్

కోహీర్, ఆగస్టు 30 : ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలని మండల ప్రత్యేకాధికారి సుధాకర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని కవేలి గ్రామంలో పర్యటిస్తూ మురుగు కాల్వలు, పరిసరాల శుభ్రతను పరిశీలించారు. తాగునీటిని పరీక్షించారు. కార్యక్రమంలో కార్యదర్శి ప్రశాంత్ ఉన్నారు.

రుణమాఫీ కాని రైతుల వివరాలు సేకరించాలి

రంజోల్ గ్రామంలో రైతుల వివరాలు సేకరిస్తున్న ఏడీఏ భిక్షపతి

కోహీర్, ఆగస్టు 30 : పంట రుణమాఫీ కాని రైతులను గుర్తించి వారి వివరాలు సేకరించాలని జహీరాబాద్ డివిజన్ వ్యవసాయాధికారి భిక్షపతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జహీరాబాద్ మండలంలోని రంజోల్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రైతుల వివరాల సేకరణను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు కుటుంబంలోని ప్రతి ఒక్కరి ఆధార్ నంబర్లను సేకరించి కుటుంబ నిర్ధారణ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో లావణ్య, ఏఈవో ప్రదీప్‌కుమార్, రైతులు ఉన్నారు.

అల్లరి మూకలు, ఆకతాయిలకు చెక్ పెట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ చెన్నూరి రూపేశ్

సంగారెడ్డి, ఆగస్టు 30 : హాట్ స్పాట్‌లను గుర్తించి అల్లరి మూకలు, ఆకతాయిలకు చెక్ పెట్టాలని ఎస్పీ చెన్నూరి రూపేశ్ సూచించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎన్‌బీడబ్ల్యూ ఎక్సిక్యూషన్, మహిళల భద్రతపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో మహిళల భద్రతకు భరోసా, షీ-టీమ్స్ బృందాలు యాక్టివ్‌గా పని చేయాలన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆన్‌లైన్ మోసాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌బీ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేశ్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రమీల, ఎస్‌బీ ఎస్సై యాదవరెడ్డి, సబ్-డివిజన్లకు చెందిన ఎన్‌బీడబ్ల్యూ టీం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనుమతి తప్పనిసరి

సంగారెడ్డి, ఆగస్టు 30 : వినాయక చవితి మండపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని ఎస్పీ చెన్నూరి రూపేశ్ తెలిపారు. సంబంధిత మండపాల నిర్వహకులు తెలంగాణ రాష్ట్ర పోలీస్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని, మండపాల ఏర్పాటు చేస్తున్న ప్రదేశాల వివరాలతో పాటు నిమజ్జన చేసే రోజు, సమయం, నియజ్జణానికి వెళ్ళే దారి వంటి వివరాలను ఈ లింక్‌లో నమోదు చేయాలన్నారు. గణేశ్ మండపాల ఏర్పాటుకు దరఖాస్తులను పోలీసుశాఖ https://policeportal.tspolice.gov.in అనే లింక్‌తో అనుమతి తప్పనిసరిగా పొందాలన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం స్థల పరిశీలన

బీడీఎల్ కాలనీ సమీపంలో ప్రభుత్వ స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

రామచంద్రాపురం, ఆగస్టు 30 : భారతీనగర్ డివిజన్‌లోని బీడీఎల్ కాలనీకి వెనుకాల ఉన్న ప్రభుత్వ స్థలాన్ని విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు కోసం అధికారులు, వివిధ పార్టీల నాయకులు పరిశీలించారు. కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశాల మేరకు ఆర్ఐ శ్రీకాంత్, విద్యుత్ శాఖ ఏఈ సంజీవ్‌రావు, బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ నాయకుడు ఆర్య్గరెడ్డి, కాంగ్రెస్ నాయకుడు నగేశ్‌లతో కలిసి బీడీఎల్ కాలనీ వెనుకాల ఉన్న ప్రభుత్వ స్థలాన్ని సందర్శించారు. ఆర్సీపురం, భారతీనగర్ డివిజన్‌లు విస్తరించడంతో ప్రస్తుతం ఉన్న 33/11కేవీ సబ్‌స్టేషన్ సామార్థ్యం సరిపోకపోవడంతో విద్యుత్ సమస్యలు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో స్థానిక కార్పొరేటర్లు, నాయకుల విజ్ఞప్తి మేరకు టీజీఎస్‌పీడీసీఎల్ 33/11 సబ్‌స్టేషన్‌ను మంజూరు చేసింది. కలెక్టర్ స్పందించి సబ్‌స్టేషన్ ఏర్పాటుకు కావాల్సిన స్థలాన్ని పరిశీలించి నివేదిక ఇవ్వాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సబ్‌స్టేషన్‌కు కావాల్సిన స్థలంపై నివేదిన తయారుచేసి కలెక్టర్‌కు పంపిస్తామని రెవెన్యూ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఏఈ సంజీవ్‌రావు, ఆర్ఐ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

పటాన్‌చెరు, ఆగస్టు 30 : రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. పటాన్‌చెరు మండల పరిధిలోని ఇంద్రేశం శివారు ఓఆర్ఆర్ సమీపంలో ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. గమనించిన వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వెంటనే గురువారం రాత్రి అక్కడికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వయసు 35 ఏండ్లు ఉంటుందని, ఒంటిపై బ్లాక్ కలర్ టీ-షర్ట్, తెలుపురంగు బనియన్, బూలకరట్ ప్యాంట్, లోపల బ్లూకలర్ డ్రాయర్ ఉందని పోలీసులు తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ఏరియా దవాఖానకు తరలించారు. ఈ వ్యక్తిని గుర్తిస్తే పటాన్‌చెరు పోలీసులను సంప్రదించాలని పోలీసులు కోరారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి
- మండల స్థాయి క్రీడాపోటీలు ప్రారంభం

క్రీడాకారులతో కరచాలనం చేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

హత్నూర, ఆగస్టు 30 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని దౌల్తాబాద్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శుక్రవారం మండల స్థాయి క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలిపారు. విద్యార్థి దశ ఎంతో కీలకమని, ఆ దశలో ఉన్న లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యసాధన దిశగా కృషిచేయాలని తెలిపారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడాపోటీలు ప్రారంభించారు. కార్యక్రమంలో లేబర్ వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింహులు, ఇన్‌చార్జి ఎంఈవో వెంకటనర్సింహులు, నాయకులు వెంకటేశం, నర్సింహారెడ్డి, శివశంకర్‌రావు, అంబటిఅర్జున్, ఇబ్రహీం, పోచయ్య, వీరేందర్, ఆశయ్య, అజ్మత్‌అలీ, సురేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అమృత్ స్కీమ్ పనులు వేగవంతం చేయాలి

అమృత్ స్కీమ్‌పై అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట, ఆగస్టు 30 : సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో అమృత్ స్కీమ్‌లో మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధికారులకు సూచించారు. గురువారం రాత్రి స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అమృత్ స్కీమ్‌పై అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. రెండు మున్సిపాలిటీల్లో తాగునీటి సరఫరా, అభివృద్ధి పథకం ద్వారా మంజూరైన పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమృత్ స్కీమ్‌లో భాగంగా సదాశివపేట పట్టణంలో ఆరు కిలోమీటర్ల పైప్‌లైన్, సంగారెడ్డి పట్టణంలో 50 కిలోమీటర్ల పైప్‌లైన్ వేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో పబ్లిక్ ఈఈ తిరుపతికుమార్, డీఈ కృష్ణమోహన్, ఏఈ భారత్, మున్సిపల్ ఏఈ రాజేశ్, ప్రాజెక్టు సోలమన్ పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

కంది, ఆగస్టు 30 : మండల పరిధిలోని కవలంపేట గ్రామంలో దుర్గాభవాని ఆలయ వార్షికోత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. శుక్రవారం సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వేడుకల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొండల్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ కాసాబుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, రవీందర్, మల్లేష్, రాజేందర్‌రెడ్డి, రాజు, ఆంజనేయులు, వీరప్రసాద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎస్ఈ

సంగారెడ్డి, ఆగస్టు 30 : జిల్లాకు బదిలీపై వచ్చిన విద్యుత్‌శాఖ నూతన ఎస్ఈ శ్రీనాథ్ స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యేను సన్మానించి పూల మొక్కను ఎస్ఈ అందజేశారు. విద్యుత్ సమస్యలు తలెత్తితే తనకు వెంటనే సమాచారం ఇస్తే సమస్య పరిష్కరిస్తానని ఎమ్మెల్యేతో తెలిపారు.

వ్యక్తిగత శుభ్రతతోనే వ్యాధులు దూరం

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్

బొల్లారం, ఆగస్టు 30 : వ్యక్తిగత శుభ్రతతోనే సీజనల్ వ్యాధులు దరి చేరవని మున్సిపల్ చైర్‌పర్సన్ రోజాబాల్‌రెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు గాంధీ నగర్‌లో ఎండీఏ, ఇంటింటి జర్వ సర్వేలో భాగంగా పీహెచ్‌సీ వైద్యురాలు నిర్మలారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మంగతాయారు, కౌన్సిలర్ చంద్రయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, వైద్య ఆరోగ్య, మున్సిపల్ సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

డెంగీపై అప్రమత్తంగా ఉండాలి

రోగులతో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి గాయత్రిదేవి

అందోల్, ఆగస్టు 30 : డెంగీపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో గాయత్రిదేవి సూచించారు. శుక్రవారం జోగిపేట ప్రభుత్వ ఏరియా దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డెంగీ, సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం దవాఖానలో రోగులను కలిసి వైద్య సేవలపై ఆరా తీశారు. దవాఖానలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

ఖాజిపల్లిలో వైద్య శిబిరం

శిబిరంలో ఉచితంగా మందులు ఇస్తున్న ఆర్‌కే ఫౌండేషన్ ప్రతినిధి

జిన్నారం, ఆగస్టు 30 : మండలంలోని ఖాజిపల్లిలో ఆర్‌కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్‌వీఎం దవాఖాన వైద్యులు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శుక్రవారం పంచాయతీ ప్రాంగణంలో ఉచితంగా 200 మందికి నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 25 మందికి కంటి ఆపరేషన్ అవసరమని వైద్యులు నిర్ధారించారు. వీరికి ఆర్వీఎం దవాఖానకు తీసుకెళ్లి ఉచితంగా చికిత్స చేయిస్తామని వైద్యులు తెలియజేశారు. ఉచితంగా రవాణా సౌకర్యంతో పాటు ఆహారం, మందులు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ప్రతికాలనీలో రోడ్లను అభివృద్ధి చేస్తాం

నీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ పుష్పానగేశ్

రామచంద్రాపురం, ఆగస్టు 30 : ఆర్సీపురం డివిజన్‌లోని ప్రతి కాలనీలో నీసీ రోడ్లను అభివృద్ధి చేస్తామని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్ అన్నారు. శుక్రవారం డివిజన్‌లోని శ్రీనివాస్‌నగర్ కాలనీ 12వ బ్లాక్‌లో రూ.30లక్షలతో చేపట్టనున్న నీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో అంతర్గత డ్రైనేజీ లైన్లు, నీసీ రోడ్లను పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మవీన్‌గౌడ్, శీను, సతీశ్‌గౌడ్, పీటర్, ఐలేశ్, శ్రీరాములు, వెంకటయ్య, నందు, అశ్విని, విజయలక్ష్మీ, మల్లేశ్, హబీబ్, రఫీ, విజయ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు శాపంగా మారిన సీపీఎస్

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ర్యాలీ పోస్టర్‌తోటీజీఈజేఏసీ నాయకులు

సంగారెడ్డి/సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 30 : ప్రభుత్వ ఉద్యోగులకు శాపంగా మారిన సీపీఎస్‌ను వెనక్కి తీసుకునే వరకు రాజీలేని పోరాటం చేస్తామని, సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ సూచించారు. శుక్రవారం పట్టణంలోని టీఎన్జీవోఎస్ భవన్‌లో టీజీఈజేఏసీ చైర్మన్ జావిద్ అలీ అధ్యక్షతన సన్నాహక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జావిదీ అలీ మాట్లాడుతూ ఉద్యోగులందరూ సంఘటితంగా ఐక్యంగా పోరాడి సీపీఎస్ పెన్షన్ విదానాన్ని పారదోలే వరకు పోరాటం చేయాలన్నారు. సెప్టెంబర్ 1న ఆదివారం ఉదయం 11 గంటలకు పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సదస్సులో టీజీఈజేఏసీ కో-చైర్మన్ వైద్యనాథ్, విశ్రాంతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచందర్, టీఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, నాయకులు వేణుగోపాల్ స్వామి, శ్రీనివాస్ రాథోడ్, ఎన్.జోష్, కసిని శ్రీకాంత్, ప్రభాకర్‌రెడ్డి, ఆంజనేయులు, అంజయ్య, మురళీధర్, సాయిలు, చంద్రశేఖర్, మల్లేశం పాల్గొన్నారు.

నిజాంపేట్ జడ్పీ పాఠశాలలో క్రీడా దినోత్సవం

నిజాంపేట్, ఆగస్టు 30: మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలన్నారు. అంతకుముందు సరస్వతీ మాత చిత్రపటానికి పూలమాల వేసి పూజ చేశారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంఈవో, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కంగ్టి, ఆగస్టు 30 : కాంగ్రెస్ నేతలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండల పరిధిలోని కంగ్టి గ్రామానికి చెందిన అశోక్‌కు రూ.60 వేలు, ఘన్‌పూర్ గ్రామానికి చెందిన వ్యక్తికి రూ.11 వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. ఈ చెక్కులను శుక్రవారం ఆయన తడ్కల్‌లో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయని పక్షంలో బీఆర్ఎస్ తరపున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఆంజనేయులు, ఎంపీపీ వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణముదిరాజ్ పాల్గొన్నారు.

క్రీడల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

ఖోఖో ప్రథమ స్థానంలో నిలిచిన అనంతారం విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈవో

గుమ్మడిదల, ఆగస్టు 30 : మండల కేంద్రంలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడోత్సవాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో జడ్పీ, ప్రాథమికోన్నత, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఎంపీడీవో ఉమాదేవి, ఇన్‌చార్జి ఎంఈవో రాంబాబు, ప్రిన్సిపాల్ లత, కరస్పాండెంట్ జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రీడలను నిర్వహించారు. అండర్-17, 14 విభాగంలో బాలబాలికలకు వాలీబాల్, ఖో ఖో, కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో తదితరులు విజేతలను ప్రకటించి ప్రత్యేకంగా అభినందించారు.

సత్తాచాటిన గురుకులం విద్యార్థులు

జిన్నారం, ఆగస్టు 30 : ఎస్‌జీఎఫ్ క్రీడోత్సవాల్లో జిన్నారం గురుకుల విద్యార్థులు సత్తా చాటారు. శుక్రవారం మండల స్థాయి క్రీడల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

కలెక్టరేట్ ఎదుట మహిళల ధర్నా

ధర్నా చేస్తున్న మహిళా సమాఖ్య నాయకులు, సభ్యులు

సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 30 : కోల్‌కతాలో జరిగిన జూనియర్ డాక్టర్ హత్యకు సంబంధించిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని శుక్రవారం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. అంతకు ముందు ఐబీ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య జిల్లా నాయకురాళ్లు మాట్లాడుతూ.. లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్, ఎస్పీకి వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లాలోని మండల సమాఖ్య అధ్యక్షులు, డీపీఎంయూ సిబ్బంది, డీపీఎంలు, రవీందర్, జయశ్రీ, మల్లేశం, శ్రీనివాస్, శ్రీదేవి, సమత, శివలక్ష్మి, వెంకట్, సత్యనారయణ, టిక్కా, ఏపీఎంలు, సునీత, అనిత, జగదేవి, రేణుక పాల్గొన్నారు.

పెండింగ్ నిధులు విడుదల చేయాలి

ఇందిరా పార్కు ధర్నాకు తరలివెళ్తున్న పీడీఎస్‌యూ నాయకులు

సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 30 : పెండింగ్ ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి శుక్రవారం సంగారెడ్డి నుంచి పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్కారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడు సందీప్‌లు మాట్లాడుతూ ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూజిల్లా నాయకులు బన్నీ, సిద్దు, తఫీక్, సాయి, సాత్విక, స్పందన, రమ్య, సుమశ్రీ తదితరులు పాల్గొన్నారు.

దమ్ముంటే రాజకీయాల్లోకి రావాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు శివశంకర్‌రావు

హత్నూర, ఆగస్టు 30 : రాజకీయం చేయాలనుకుంటే విలేకరి వృత్తికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు శివశంకర్‌రావు తెలిపారు. శుక్రవారం మండల పరిధి లోని మంగాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గురువారం కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన ఓ విలేకరి స్టేజీ పైకి వచ్చి బీఆర్ఎస్ నాయకులతో వాగ్వాదానికి దిగడాన్ని ఖండించారు. విలేకరిగా కొనసాగుతూ గ్రామంలో రాజకీయాలు చేస్తూ ఇతర పార్టీల నాయకుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు ఆరోపించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్మన్ ఉమ్మన్నగారి దేవేందర్‌రెడ్డి పట్ల దుర్భాషలాడటాన్ని ఖండించారు. జర్నలిస్టు ముసుగులో రాజకీయం చేయడం తగదని రాజకీయం చేయాలనుకుంటే విలేకరి వృత్తికి రాజీనామాచేసి ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల జోలికొస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు అర్జున్, వీరేశంగౌడ్, చెన్నన్ర్సింహులు, మేరాజ్, ఆశయ్య, ఎల్లయ్య, సురేశ్‌గౌడ్, పోచయ్య, రాజు పాల్గొన్నారు.

భెల్ సెక్యూరిటీ ఇన్‌చార్జిపై కేసు

రామచంద్రాపురం, ఆగస్టు 30 : భెల్ సెక్యూరిటీ ఇన్‌చార్జిపై ఆర్సీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. భారతీనగర్ డివిజన్ ఎల్ఐజీలో నివాసం ఉంటున్న శక్తి శ్రీనిధి ప్రైవేట్ టీచర్‌గా కొండాపూర్‌లో పని చేస్తున్నది. ప్రతిరోజు ఆమె వాళ్ల బంధువు దినకర్‌తో బైక్‌పై వెళ్తుంది. ఈ క్రమంలో గురువారం రాత్రి భెల్ పెద్దమ్మ ఆలయం సమీపంలోకి రాగానే దినకర్‌కు మోషన్ ప్రాబ్లమ్ రావడంతో పక్కనే చెట్ల పొదల్లోకి వెళ్లాడు. ఆ సమయంలో శక్తి శ్రీనిధి బైక్‌పద్ద వేచి ఉండగా భెల్ సెక్యూరిటీ ఇన్‌చార్జి గణేశ్